Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 12] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. BILL No. 12 of 2021.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASSBOOKS ACTt 1971.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Act, 2021. — Short title and Commencement.

(2) It shall be deemed to have come into force on and from the 29th July, 2021.

**2.** In the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971 (herein after referred to as the Principal Act), in section 2, - — Amendment of section 2.

(i) The existing clauses (1) and (l-a) shall be re-numbered as (1-a) and (l-aa) respectively. — Act No.26 of 1971.

(ii) Before the clause ( 1-a) as so re-numbered, the following clause shall be inserted namely,-

"( 1). "Agricultural land" means land used for the purpose of agriculture including raising of crops, garden produce, orchards, horticulture, plantation, sericulture, pastures, hayricks , and such other uses as may be prescribed.".

(iii) after clause (1-f), the following clause shall be inserted, namely,-

"( 1-g) "Certificate of ownership" means Certificate of ownership issued under section 6-A for the lands located in the Gramakantam and Non-Agricultural lands in the village."

(iv) for clause (4), the following shall be substituted, namely,-

"(4) "Land" means all lands, irrespective of its usage, falling within a Village, including Agricultural land, Non-Agricultural land, Gramakantam etc."

(v) after clause (5), the following clause shall be inserted, namely,-

"(5-a) on-Agricultural land" means the land other than Agricultural Land."

(vi) in clause (7), after the words "every person who holds" the word "agricultural" shall be inserted.

(vii) in clause ( 10), the following shall be added at the end, namely, "or any officer of the Government, for a specified purpose, as prescribed by Government.".

(viii) after clause (12), the following clause shall be inserted, namely,-" (12-a) Gramakantam, Gramanatham, Abadi, Village Site or any other name in local parlance having same meaning, means the land set apart in a Village, for dwelling and incidental purposes.

Explanation:-
A Village can have one or more than one Gramakantam.".

Amendment of section 3.

3. In the principal Act, in section 3, in sub-section (1), after clause (d), the following proviso shall be inserted, namely,-

Act No. VIII of 1923.

"Provided that whenever a resurvey/ survey is conducted in a village under the Andhra Pradesh Survey and Boundaries Act, 1923, the Record of Rights in all lands in that Village shall be updated as per the resurvey/ survey records prepared under the Andhra Pradesh Survey and Boundaries Act, 1923.".

Substitution of section 6-A.

4. In the principal Act, for section 6-A, the following shall be substituted, namely,-

"6-A. Application for title deed cum pattadar pass book in respect of agricultural land or Certificate of Ownership for land in Gramakantam or Non-Agricultural land :-

( 1) Any Person claiming title deed cum pass book of any agricultural land may apply for issue of a title deed cum pass book to the Tahsildar or any other officer as prescribed, on payment of such fee as may be prescribed.

(2) Any Person claiming ownership of any land in Gramakantam or Non Agricultural Land may apply certificate of ownership to the Tahsildar or any other officer as prescribed, on payment of such fee

as may be prescribed.

(3) On making such applicaton, the Tahsildar or such officer as prescribed shall cause an enquiry to be made in such manner as may be prescribed and shall issue a title deed cum pass book or certificate of ownership in accordance with the Record of Rights with such particulars and in such from as may be prescribed;

Provided that no such title and deed cum pass book or certificate of ownership shall be issued by the Tahsildar or such officer as prescribed unless the Record of Rights have been brought upto date.

(4) The entries in the title deed cum pass book or certificate of ownership may be corrected on an application made to the Tahsildar or such officer as prescribed in the manner prescribed.

(5) The Government may prescribe by rules manner in which the title deed cum pass book or the certificate of ownership may be issued to pattadars or owners in accordance with the records of rights.

(6) The title deed cum pass book issued under sub-section (1) or certificate of ownership issued under sub-section (2) and duly certified by the Tahsildar, or such other authority as may be prescribed, shall be the title deed cum pass book or the certificate of ownership in respect of a pattadar - owner and it shall have the same evidentiary value with regard to the title for the purpose of creation of equitable mortgage under the provisions of the Transfer of Property Act, 1882 as a document registered in accordance with the provisions of the Registration Act, 1908 has under the law.". Central Act 4 of 1882. Central Act 16 of 1908.

5. (1) The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2021 is hereby repealed. Repeal and Savings.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act. Ordinance No. 8 of 2021.

**STATEMENT OF OBJECTS AND REASONS**

"The YSR Jagananna Shaswata Bhu Hakku mariyu Bhu Raksha Pathakam" is a comprehensive Re-Survey of Agriculture lands, Habitation of Rural and Urban areas. The Survey of Village Abadi and Mapping with Improvised Technology in Village Areas (SVAMITVA) Scheme, a Government of India scheme launched by Hon'ble Prime Minister of India on National Panchayat Day i.e. $24^{th}$ April, 2020. The scheme mandates to survey all the households/properties of rural non-agricultural areas (Habitations) through Drone Technology and provide an integrated property validation solution for rural Andhra Pradesh through issue of Ownership certificates to the occupants/ owners. The 'Record of Ownership' is prepared to enable the rural households to use their property as a financial asset for taking loans and other financial benefits from banks.

Therefore, to implement the prestigious programme of the Government i.e. Survey of all lands irrespective of its usage falling within a village site and non-agricultural land in the village and to issue Certificate of Ownership to the owner, it is necessary to amend sections 2 and 6-A of the Andhra Pradesh Rights in Land and Pattadar Pass books Act, 1971 (Act No.26 of 1971) for providing legal sanctity to survey all lands located in the village site and non-agricultural land in the village and issue Certificate of Ownership to the owners of these lands.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Rights in Land and Pattadar Pass books Act, 1971 suitably.

As the Legislature of the State is not then in session having been prorogued and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Rights in Land and Pattadar Pass books(Amendment) Ordinance, 2021 (A.P Ordinance No. 8 of 2021) was promulgated by the Governor on the 27th July, 2021.

The Bill replaces the above Ordinance to give effect to the above decision.

**DHARMANA KRISHNA DAS,**
Deputy Chief Minister,
Revenue, Registration & Stamps
Government of A. P., Amaravati.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 2 and 4 of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA KRISHNA DAS,**
Deputy Chief Minister,
Revenue, Registration & Stamps
Government of A. P., Amaravati.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY**

The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2021 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**DHARMANA KRISHNA DAS,**
Deputy Chief Minister,
Revenue, Registration & Stamps
Government of A. P., Amaravati.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**
**2021, నవంబర్ నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 12వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్‌బుక్కుల చట్టము, 1971ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్‌బుక్కుల (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము

(2) ఇది, 29 జులై 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్‌బుక్కుల చట్టము, 1971 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1971లోని 26వ చట్టము.

(i) ప్రస్తుతమున్న (1) మరియు (1-ఎ) ఖండములను తిరిగి వరుసగా (1-ఎ) మరియు (1-ఎఎ)గా సంఖ్య వేయవలెను.

(ii)) ఆ విధముగా తిరిగి సంఖ్య వేయబడిన ఖండము (1-ఎ)కు ముందు ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(1) "వ్యవసాయ భూమి" అనగా, పంటలు వేయుట, తోటల ఫలసాయము, పండ్ల తోటల పెంపకం, ఉద్యానవన, మొక్కలు నాటడం, పట్టుపురుగుల పెంపకం, పచ్చిక బయళ్ళు ఎండుగడ్డి వాములు మరియు విహితపరచబడునట్టి ఇతర వినియోగములతో సహా వ్యవసాయ ప్రయోజనము కొరకు వినియోగించబడిన భూమి అని అర్థము.".

(iii) ఖండము (1-ఎఫ్) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(1-జి) "యాజమాన్య ధ్రువపత్రము" అనగా గ్రామకంఠంలో ఉన్న భూములు మరియు గ్రామములోని వ్యవసాయేతర భూముల కొరకు (6-ఎ) పరిచ్ఛేదము క్రింద జారీచేసిన యాజమాన్య ధ్రువపత్రము అని అర్థము."

(iv) ఖండము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(4) "భూమి" అనగా వినియోగంతో సంబంధం లేకుండా వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి, గ్రామకంఠం మొదలైన వాటితో సహా గ్రామములో చేరి ఉండిన అన్ని భూములు అని అర్థము."

(v) ఖండము (5) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(5-ఎ) "వ్యవసాయేతర భూమి" అనగా వ్యవసాయ భూమి కాని ఇతర భూమి అని అర్థము.".

(vi) ఖండము (7)లో "కలిగియున్న ప్రతియొక్క వ్యక్తి" అను పదముల తరువాత "వ్యవసాయ" అను పదమును చొప్పించవలెను.

(vii) ఖండము (10)లో చివరన ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"లేదా ప్రభుత్వముచే విహితపరచబడినట్లుగా ఒక నిర్దిష్ట ప్రయోజనము నిమిత్తం ఎవరేని ప్రభుత్వ అధికారి.".

(viii) ఖండము (12) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(12-ఎ) గ్రామకంఠము, గ్రామనాథము, అబడి, గ్రామస్థలము లేదా స్థానిక పరిభాషలో ఏదేని ఇతర పేరుతో అదే అర్థమును కలిగివున్న అనగా నివాస మరియు ఆకస్మిక అవసరాల నిమిత్తము గ్రామంలో వేరుగా ఉంచబడిన భూమి అని అర్థము.".

విశదీకరణ: ఒక గ్రామము, ఒకటి లేదా ఒకటికంటే ఎక్కువ గ్రామకంఠమును కలిగి ఉండవచ్చును.".

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు, 3వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (డి) తరువాత ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా,-

1923లోని VIIIవ చట్టము.

"అయితే, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 క్రింద గ్రామములో ఒక రీసర్వే/సర్వేను నిర్వహించినపుడు, ఆ గ్రామములోని అన్ని భూములలో హక్కుల రికార్డును, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 క్రింద తయారుచేయబడిన రీసర్వే/సర్వే రికార్డుల ప్రకారము తాజాపరచబడవలెను.".

6-ఎ పరిచ్ఛేదమును ఉంచుట.

4. ప్రధాన చట్టములోని 6-ఎ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"6-ఎ. వ్యవసాయ భూమికి సంబంధించి హక్కు దస్తావేజుతో పాటు పట్టాదారు పాస్‌బుక్కు కొరకు దరఖాస్తు లేదా గ్రామకంఠంలోని భూమి లేక వ్యవసాయేతర భూమి కొరకు యాజమాన్య ధ్రువపత్రము:-

(1) ఏదేని వ్యవసాయ భూమికి చెందిన హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కును క్లెయిం చేయుచున్న ఎవరేని వ్యక్తి, విహితపరచబడునట్టి ఫీజును చెల్లించి హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కును జారీచేయుట కొరకు తహశీల్దారు లేదా విహితపరచబడునట్టి ఎవరేని ఇతర అధికారికి దరఖాస్తు చేసుకొనవచ్చును.

(2) గ్రామకంఠంలోని ఏదేని భూమి లేదా వ్యవసాయేతర భూమి యాజమాన్యమును క్లెయిం చేయుచున్న ఎవరేని వ్యక్తి విహితపరచబడునట్టి ఫీజును చెల్లించి యాజమాన్య ధ్రువపత్రము కొరకు తహశీల్దారు లేదా విహితపరచబడునట్టి ఎవరేని ఇతర అధికారికి దరఖాస్తు చేసుకొనవచ్చును.

(3) అట్టి దరఖాస్తు చేసిన మీదట తహశీల్దారు లేదా విహితపరచబడునట్టి అధికారి విహితపరచబడునట్టి రీతిలో విచారణను జరిపించవలెను మరియు విహితపరచబడునట్టి వివరములతో మరియు అట్టి ప్రరూపములో హక్కుల రికార్డును అనుసరించి హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కును లేక యాజమాన్య ధ్రువపత్రమును జారీచేయవలెను:

అయితే, హక్కుల రికార్డు తాజాపరచబడిననే తప్ప, తహశీల్దారు లేదా విహితపరచబడునట్టి అధికారి అట్టి హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కును లేక యాజమాన్య ధ్రువపత్రమును జారీచేయరాదు.

(4) తహశీల్దారుకు లేదా విహితపరచబడునట్టి అధికారికి దరఖాస్తుచేసిన మీదట, హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కు లేక యాజమాన్య ధ్రువపత్రములోని నమోదులను విహితపరచబడిన రీతిలో సరిచేయవచ్చును.

(5) ప్రభుత్వము, హక్కుల రికార్డును అనుసరించి పట్టాదారులకు లేక యజమానులకు హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కును లేక యాజమాన్య ధ్రువపత్రమును జారీ చేయునట్టి రీతిని నియమముల ద్వారా విహితపరచవచ్చును.

1882లోని 4వ కేంద్ర చట్టము. 1908లోని 16వ కేంద్ర చట్టము.

(6) తహశీల్దారు లేక విహితపరచబడినట్టి ఇతర ప్రాధికారిచే యథాక్రమంగా ధ్రువీకరించబడినట్టి మరియు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన హక్కు దస్తావేజుతో పాటు పాసుబుక్కు లేదా ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జారీచేయబడిన యాజమాన్య ధ్రువపత్రము, ఒక పట్టాదారు-యజమానికి సంబంధించి హక్కు దస్తావేజుతో పాటు పాస్‌బుక్కు లేదా యాజమాన్య ధ్రువపత్రముగా ఉండును. మరియు రిజిస్ట్రేషను చట్టము, 1908లోని నిబంధనల ప్రకారం రిజిష్టరు చేయబడిన ఒక దస్తావేజు, శాసనము క్రింద కలిగి ఉన్నట్లుగానే, ఆస్తి అంతరణ చట్టము, 1882లోని నిబంధనల క్రింద హక్కు పత్రముల తాకట్టును కల్పించు నిమిత్తము హక్కుకు సంబంధించి అదే సాక్ష్యపు విలువను కలిగి ఉండవలెను.".

రద్దు మరియు వ్యావృత్తులు. 2021లోని 8వ అధ్యాదేశము.

5. (1) ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదేని చర్య తీసుకున్నప్పటికి, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

"వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్షా పథకము" అనేది వ్యవసాయ భూములు, గ్రామీణ మరియు పట్టణ నివాస ప్రాంతాలను సమగ్రంగా రీ-సర్వేచేయుట. జాతీయ పంచాయతీ దినోత్సవము రోజు అనగా 24 ఏప్రిల్, 2020న గౌరవనీయ ప్రధానమంత్రి గారిచే భారత ప్రభుత్వ పథకమైన గ్రామ అబడి సర్వే మరియు గ్రామ ప్రాంతాలలో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగు (యస్‌విఎఎమ్ఐటివిఎ) పథకము ప్రారంభించబడినది. ఈ పథకము, డ్రోన్ సాంకేతికత ద్వారా గ్రామీణ వ్యవసాయేతర ప్రాంతాల (నివాస ప్రాంతములు)లోని అన్ని కుటుంబాలు/ఆస్తులను సర్వే చేయుటకు మరియు అనుభవదారులు/యజమానుదారులకు యాజమాన్య ధ్రువపత్రాలను జారీచేయుట ద్వారా గ్రామీణ ఆంధ్రప్రదేశ్ కొరకు ఏకీకృత ఆస్తి శాసనమాన్యత పరిష్కారమును కల్పించుటకు ఆదేశిస్తున్నది. బ్యాంకుల నుండి ఋణములు తీసుకొనుటకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనముల కొరకు ఆర్థిక సంపదగా తమ ఆస్తిని వినియోగించుకొనుటకై గ్రామీణ కుటుంబాలకు వీలు కల్పించుటకు "యాజమాన్య రికార్డు" తయారు చేయడమైనది.

అందువలన, ప్రభుత్వము యొక్క ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమును అమలుపరచుటకు అనగా వినియోగముతో సంబంధము లేకుండా గ్రామ స్థలములోని అన్ని భూములు మరియు గ్రామములోని వ్యవసాయేతర భూమిని సర్వే చేయుటకు మరియు యజమానికి యాజమాన్య ధ్రువపత్రమును జారీచేయుటకు గాను, గ్రామ స్థలములో ఉన్న అన్ని భూములు మరియు గ్రామములోని వ్యవసాయేతర భూమిని సర్వే చేయుటకు మరియు ఈ భూముల యొక్క యజమానులకు యాజమాన్య ధ్రువపత్రమును జారీచేయుటకు చట్టబద్ధమైన అధికారమును కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల చట్టము, 1971 (1971లోని 26వ చట్టము) యొక్క పరిచ్ఛేదములు 2 మరియు 6-ఏలను సవరించవలసిన అవసరమున్నది.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల చట్టము, 1971ను తగిన విధముగా సవరించుటకు నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి అప్పట్లో సమావేశములో లేనందుననూ, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందుననూ, గవర్నరు 27 జూలై, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 8వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేశారు.

ఈ బిల్లు, పై అధ్యాదేశము స్థానే పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**ధర్మాన కృష్ణదాస్**
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 2 మరియు 4 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్‌బుక్కుల (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.